క్లుప్తంగా

నేడు ఉచిత టీకాలు

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలో నేడు (మంగళవారం) జంతువులకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేయనున్నట్లు పశువైద్యాధికారి శ్రీరాం నాయక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జంతు సంరక్షణ వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని పశువైద్యశాలలో (పెంపుడు కుక్కలు) జంతువులకు ఉచితంగా టీకాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. పెంపుడు జంతువుల యాజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి



గణపురం: పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని గణపురం తహసీల్దార్ మురళీధర్‌రావు తెలిపారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..1-11-2020 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులైన వారు ఓటు హక్కుకు అర్హులని తెలిపారు. గతంలో ఓటరుగా నమోదు చేసుకున్న తిరిగి వర్లీ చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 6లోగా ఫామ్ 18 ద్వారా ఆన్‌లైన్ లేదా తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పరామర్శ

మహాముత్తారం: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బానోత్ జగన్‌నాయక్ సోమవారం గుండెపోటుతో అకస్మికంగా మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్టమధు పరామర్శించారు. మృతదేహం వద్ద నివాళులర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్‌తో పాటు పలు పార్టీల నేతలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి జగన్‌నాయక్ మృతదేహానికి నివాళులర్పించారు.

ఆర్థిక సాయం



టేకుమట్ల: మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామానికి చెందిన తూముల రమేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో మృతుడి భార్య కవితను మొగుళ్లపల్లి మండలం రంగాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన 2004-05 పదవ తరగతి బ్యాచ్ బాల్య మిత్రులు పరామర్శించారు. అనంతరం ఆమెకు రూ.30వేల చెక్కును ఆర్థిక సాయంగా అందించి భరోసా కల్పించారు. ఇద్దరు కూతుర్లతో దీన స్థితిలో ఉన్న ఆమెకు నిరంతరం అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. వైనాల మహేందర్, ముష్క రాజ్‌కుమార్, అచ్చ మహేందర్, చిక్కుల ప్రమోద్, మ్యాదరి రాజేందర్, పావుశెట్టి అశోక్, అచ్చ రాజయ్య, తదితరులు ఉన్నారు.

బియ్యం అందజేత



టేకుమట్ల: మండలంలోని సోమనపల్లి అంబేడ్కర్ కాలనీకి చెందిన జీడ చంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని సర్పంచ్ ఉద్దమారి మహేష్‌యాదవ్ సోమవారం పరామర్శించి, 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ రాం ఉమాదేవేందర్, వార్డు సభ్యులు భిక్షపతి, స్వరూప, ఓదెలు, రామస్వామి, ఈశ్వర్, రాజకొమురు, తదితరులు ఉన్నారు.

మైనర్లను పనిలో పెట్టుకుంటే చర్యలు

కన్నాయిగూడెం: మైనర్ బాలబాలికలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చైల్డ్ హెల్ప్‌లైన్ జిల్లా కోఆర్డినేటర్ నరేష్ అన్నారు. సోమవారం మండలంలో మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని ఏటూరు గ్రామంలో మిర్చితోటలో పని చేస్తున్న 14 ఏళ్లలోపు బాలకార్మికులను 15 మంది బాలికలు, 11 మంది బాలురను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి పిల్లలను పాఠశాలలకు పంపించాలని సూచించారు.కార్యక్రమంలో విక్రమ్, రాణి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

ఏటూరునాగారం: గురుకులంలోని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రాజారాం అన్నారు. ఇటీవల తమిళనాడులో జరిగిన జాతీయ స్థాయిలో ఖేల్ ఇండియాలో భాగంగా కళాశాల విద్యార్థులు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబర్చారన్నారు. ఈ మేరకు సోమవారం కళాశాల ఆవరణలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు, జాతీయస్థాయిలో 7 అవార్డులు పొందిన పీడీ రమణను లెక్చరర్లు ఘనంగా సన్మానించారు.

ఉన్నత స్థాయికి చేరుకోవాలి



టేకుమట్ల: క్రీడాకారులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు



మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి: విద్యార్థులు చక్కగా చదువుకోని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రధానోపాధ్యాయుడు పి.విజయపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోషియేషన్(ఈఎల్‌టీఏ) మొగుళ్లపల్లి శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉన్నత పాఠశాలలకు చెందిన 8, 9 విద్యార్థులకు ఆంగ్లభాషపై పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా స్థాయికి స్పెషల్ విభాగంలో మొదటి ర్యాంక్ ఐశ్వర్య (మొగుళ్లపల్లి) రెండవ ర్యాంక్ బి.లాస్య (కొర్కిశాల), అలాగే డ్రామా కాంపిటేషన్‌లో మొదటి బహుమతి పిడిసిల్ల విద్యార్థులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్, జగపతిరావు, పావనితో పాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

టేకుమట్ల: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీల్లో టేకుమట్ల ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి నరాల అంజలీ ప్రథమ స్థానంలో నిలిచారు. ఆంగ్ల ప్రావీణ్యంలో 9వ తరగతి కందికట్ల వైష్ణవి ప్రథమ స్థానంలో, 8వ తరగతి పాకాల వైష్ణవి ద్వితీయ స్థానంలో నిలిచారు. అలాగే ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఖోఖో పోటీలలో ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రెండో స్థానంలో నిలిచారు. చెకుముకి, ఆంగ్లబాషా ప్రావీణ్యం, క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను



మహాముత్తారం: విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సోమవారం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చిదురాల సుదాకర్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోజేస్, కవిత, పంకజ, రంగారెడ్డి, ప్రకాష్, సదయ్య, చైతన్యరెడ్డి, రహీమా, రాకేష్‌రెడ్డిలు ఉన్నారు.

మహాముత్తారం: ఎల్టా ఆధ్వర్యంలో మండలంలోని డొబ్బల్‌పాడ్‌లోని మోడల్‌స్కూల్లో మహిళ సాధికారిత అనే అంశంపై సోమవారం ఆంగ్ల నాటక పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ములుగుపల్లి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు సౌజన్య, రిషిత, అన్విత, అనురాద, శివగ్రీష్మి ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు మండల ఎల్టా కన్వీనర్ బాలరాజు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను



టేకుమట్ల: చెకుముకి, ఆంగ్ల ప్రావీణ్యంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

ప్రధానోపాధ్యాయుడు పాశం సంజావరెడ్డి, ఉపాధ్యాయులు బాలరాజు, రాజేంద్రప్రసాద్, సంతోష్, సదానందం, రమేష్,వెంకటేష్, దేవేందర్, బాపు అభినందించారు.

బాలల అక్రమ రవాణా అరికట్టాలి



బుక్‌లెట్స్ విడుదల చేస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

భూపాలపల్లి రూరల్: మానవ, బాలల అక్రమ రవాణాను అరికట్టాలని ఎస్సై సంధ్య పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్న అధ్యక్షతన బాలబాలికలకు ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ, మై ఛాయిస్ ఫౌండేషన్, ఎహెచ్‌టీయూ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో సురక్షిత గ్రామ కార్యక్రమం, మానవ, బాలల అక్రమ రవాణా నిర్మూలన అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై సంధ్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి వెంకటస్వామి మాట్లాడారు. బాలల రక్షణకు గ్రామంలోని ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా యువజన సంఘాలు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కలిసి కట్టుగా కృషి చేయాలని తెలిపారు. సీసీఎస్ ఎస్సై భాస్కర్ మాట్లాడుతూ.. బాలల చట్టాల గురించి, ఆపద సమయంలో ఉపయోగపడే హెల్ప్‌లైన్ నంబర్లు పోలీస్ 100, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, సైబర్ నేరాలు 1930, గృహ హింస 181, నేషనల్ యాంటీ సెక్స్ ట్రాఫికింగ్ హెల్ప్ లైన్ 18004198588ల గురించి వివరించారు. అనంతరం సురక్షిత గ్రామ కార్యక్రమం బుక్ లెట్స్ విడుదల చేశారు. అనంతరం అంబేడ్కర్ సెంటర్‌లో ప్రజలకు పంపిణీ చేశారు. ఎఫ్ఎంఎం సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అరుణ, రజిత, అంగన్‌డీ టీచర్లు రమాదేవి, స్వరూప, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైజర్ భిక్షపతి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ సెంటర్ పరిశీలన

మల్హర్: మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని సబ్ సెంటర్‌ను ఎంపీడీఓ నరసింహమూర్తి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి రికార్డులను తనిఖీ చేశారు. సబ్‌సెంటర్‌లో మౌలిక వసతులపై ఆరా తీశారు. సమయపాలన పాటించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

అంబేడ్కర్ ఆశయాలు కొనసాగించాలి



విగ్రహం ఆవిష్కరిస్తున్న నాయకులు

కాళేశ్వరం: అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ప్రజాప్రతినిధులు అన్నారు. మహదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని జెడ్పీటీసీ గుడాల అరుణ, అన్నారం సర్పంచ్ కోరాల సునీతసురేందర్, ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల కోసం అభివృద్ధి కోసం అంబేడ్కర్ ఎంతో కృషి చేశాడని తెలిపారు. ఆయన ఆశయ సాధనకు పాటుపడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నిట్టూరి సుజాతరాకేష్, డీసీసీ ప్రధానకార్యదర్శి కామిడి శ్రీనివాసరెడ్డి, దళిత సంఘాల నాయకులు, పంచాయతీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



కాటారం: గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సమ్మయ్య



మల్హర్: భవనాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

కాటారం: గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తుందని ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. మండలంలోని వీరాపూర్ గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ కేంద్రం నూతన భవనాలను సర్పంచ్ రమేశ్‌రెడ్డితో కలిసి ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వం గ్రామపంచాయతీల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సమాగ్రభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో విద్య, వైద్యం, రవాణా, తాగునీరు, సౌకర్యాల కల్పన కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ కేంద్రాల సేవలను విస్తృత పర్చేలా అధికారుల పనితీరు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పంతకాని సమ్మయ్య, సర్పంచ్ వేమునూరి రమేశ్‌రెడ్డిని అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్ నాయక్, సీడీపీఓ రాధిక, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మహేశ్ రవీందర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు తెప్పెల దేవేందర్‌రెడ్డి, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మల్హర్: మండలంలోని తాడిచర్ల, అడ్వాలపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాలను ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, జెడ్పీటీసీ అయిత కోమల రాజిరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సుంకరి సత్తయ్య, బానోతు రాజునాయక్, పీఏసీఎస్ చైర్మన్ చెప్యాల రామరావు, ఉర్పంచ్ చంద్రయ్య, కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న తపాలాశాఖ అధికారులు

కాళేశ్వరం: మండలంలోని మద్దులపల్లికి చెందిన బాల్నె బాపురెడ్డి గతేడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడు తపాలాశాఖలో ప్రమాదబీమా పాలసీ తీసుకుని ఉండటంతో రూ.10లక్షల ప్రమాద బీమా చెక్కు మంజూరైంది. దీంతో మృతుడి భార్య మల్లికకు పెద్దపల్లి తపాలాశాఖ సూపరింటెండెంట్ ప్రభాకర్ హైదరాబాద్‌కు చెందిన ఐపీపీబీ చీఫ్ మేనేజర్ భాస్కర్ నాయక్‌తో కలసి సోమవారం కాళేశ్వరం పోస్టాఫీసు కార్యాలయం ఆవరణలో చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధికారులు తపాలాశాఖ సేవల గురించి వివరించారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న తపాలాశాఖ సరికొత్త బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తపాలాశాఖ అందిస్తున్న పథకాలపై చైతన్య పరిచేందుకు పోస్టుమాస్టర్లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ములకల శోభ, మానెం లస్మయ్య, తపాలాశాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అనిల్, ఐపీపీబీ అజరుద్దీన్, కాళేశ్వరం బ్రాంచ్ పోస్టు మాస్టర్ మధుసూదన్‌రెడ్డి, సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

భూమి కేటాయించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

చిట్యాల: మండలంలోని నైన్‌పాక గ్రామానికి చెందిన తమ సీలింగ్ పట్టాల భూములను తమకే కేటాయించాలని రైతులు సోమవారం తహసీల్దార్ సమన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని నైన్‌పాక గ్రామంలో గతంలో సర్వే నంబర్ 524లో 444 ఎకరాల 14 గుంటల భూమిని గ్రామానికి చెందిన రైతులకు అప్పటి ప్రభుత్వం సీలింగ్ పట్టాలు ఇచ్చారని అన్నారు. ఈ క్రమంలో ఇదే భూమిని చదును చేసుకున్నామని తెలిపారు. గతంలో కరోనా మూలంగా ఆర్థిక పరిస్థితులు అనుకులించకపోవడంతో అట్టి భూమిని చదును చేయలేదని అన్నారు. ఆ భూమిని చదును చేయకపోవడంతో అందులో చెట్లపొదలు పెరిగాయని దీంతో గ్రామంలో కొంత మంది భూకబ్జాదారులు చెట్లను తీసివేసి స్థానికేతరులకు అమ్మినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై తహసీల్దార్‌కు గత సంవత్సరంలో ఫిర్యాదు చేయడంతో ఆపివేశారని తెలిపారు. ఈ క్రమంలో తిరిగి గత పది రోజుల నుంచి కొంతమంది కలిసి జేసీబీలతో అదే భూమిలో చదును చేస్తూ తమపై దౌర్జన్యాలకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కావున కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

చిట్యాల: గర్భిణులు, బాలింతలు ప్రతి రోజు పౌష్టికాహారం తీసుకోవాలని ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి అన్నారు. సోమవారం చల్లగరిగే గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతాలు చేశారు. అనంతరం ఎంపీపీ దావు వినోద మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా బాలింతలు, గర్భిణులు తీసుకోవాలని కోరారు. ప్రతి రోజు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని తెలిపారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జయప్రద, అంగన్‌వాడీ టీచర్లు త్రివేణి, తిరుపతమ్మ, కవిత, కనకలక్ష్మీ, శారద, కరుణ, తదితరులు పాల్గొన్నారు.



సీమంతం చేస్తున్న ఎంపీపీ దావు వినోద

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

మహాముత్తారం: గ్రామస్తులు మత్తు పదార్థాలకు బానిస కావొద్దని ఎస్సై దాసరి సుధాకర్ సూచించారు. మండలంలోని కొర్లకుంట గ్రామంలో అడవి ముత్తారం ఎస్సై సోమవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. నంబర్ ప్లేట్, ధ్రువీకరణ పత్రాలు సరిగా లేని వాహనాలను సీజ్ చేశారు. అనంతరం గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గుడుంబా, గుట్కా, గేమింగ్ వంటి చెడు వ్యసానాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై సుధాకర్

మహాసభలను జయప్రదం చేయండి

మొగుళ్లపల్లి: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖమ్మంలో ఫిబ్రవరి 11, 12న నిర్వహించే రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గువ్వాడి జగపతిరావు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ ప్రభాకర్ చేతుల మీదుగా వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఖమ్మంలో నిర్వహించే సభలో 'అంతరాలు లేని విద్య ప్రజల హక్కు ప్రభుత్వ బాధ్యత' అనే ప్రధాన అంశంగా, అలాగే అసమాన సమాజంలో సమానత్వ విద్య, ఫాసిజమ్ బుద్ధిజీవుల పాత్ర, మహిళల స్థితిగతుల కర్తవ్యాలు పలు అంశాలపై ప్రొఫెసర్లు హరగోపాల్, కాశీం తదితరులు ప్రసంగించనున్నట్లు పేర్కొన్నారు. కావున ఉపాధ్యాయులు, మేధావులు, విద్యా అభిమానులు అత్యధిక సంఖ్యలో హాజరై సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ధనసరి సీతక్క, తుమ్మల నాగేశ్వర్‌రావు హాజరుకానున్నారని తెలిపారు.



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, తదితరులు

రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

చిట్యాల: మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలను అందజేయాలని రైతు సంఘం మండల అధ్యక్షులు చింతల రజినీకాంత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం 10 ఏండ్లలో అర్హులకు రేషన్ కార్డులు, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయలేదని అన్నారు. నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు అందజేసి జీఓ నంబర్ 59 ప్రకారం పేదలకు తక్షణమే ఇళ్ల స్థలాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుమన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న రజనీకాంత్

మండల కమిటీ ఎన్నిక

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలో నూతన ఫర్టిలైజర్ మండల కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఫర్టిలైజర్-పెస్టిసైడ్-సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ఏలేటి ప్రభురెడ్డి, ఉపాధ్యక్షులుగా పేర్వాల శ్రీనివాస్, లాండే శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా లింగంపల్లి తిరుపతి, కోశాధికారిగా జీవన్, ప్రచార కార్యదర్శిగా దార్ల శివాజీలను ఎన్నుకున్నారు.



ఎన్నికైన కమిటీ సభ్యులు